Surana Group

SURANA SOLAR LIMITED

(formerly Surana Ventures Limited)

ISO 9001 - 2008 Certified Company

Registered Office :
Plot No.212/3 & 4,
Phase II, IDA, Cherlapally,
Hyderabad-500 051. Telangana, India
Tel: +91 40 27845119/ 27841198 /65742601
Email: surana@surana.com
Website: www.suranasolar.com
CIN No.: L45200TG2006PLC051566

SSL/SECT/20/2026-27 **Date: 31st August, 2026**

The Secretary, National Stock Exchange of India Ltd., Exchange Plaza, C-1, Block G, Bandra Kurla Complex, Bandra (E), Mumbai- 400 051. **Scrip Code: SURANASOL**	The Secretary, BSE Limited, Phiroze Jeejeebhoy Towers, Dalal Street, Mumbai- 400 001. **Scrip Code: 533298**

Sub: Submission of copies of Newspaper Advertisement for information regarding the 20th Annual General Meeting to be held through Video Conferencing or Other Audio Visual Means.

Dear Sir / Madam,

Pursuant to Regulation 30 and 4 7 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, as amended from time to time, please find enclosed copies of the Newspaper Advertisement published on 30th August, 2026 in "Financial Express" (English Edition) and "Telugu Prabha" (Telugu Edition), in compliance with MCA General Circul.ar Nos. 20/2020 dated 5th May, 2020, the latest being 03/2025 dated 22nd September, 2025 in relation to the 20th Annual General Meeting of the Company, scheduled to be held on Monday, 28th September, 2026 at 11.00 A.M. (IST) through Video Confe1·encing (VC) Other Audio Visual Means (OAVM).

Kindly take the above on your record.

Thanking you,

Yours sincerely,
For SURANA SOLAR LIMITED

Mangilal Narender Surana

Digitally signed by Mangilal Narender Surana
DN: c=IN, o=Personal, title=5419, pseudonym=d65242618cad4ddcabbbe503b9b8a812, 2.5.4.20=8bb1d23458ad226b1f2673ae620f2ba40657cef8c270663af983f82837f06b4d, postalCode=500009, st=Andhra Pradesh, serialNumber=0ade81ed5a6ad3ec9635699ace862d316ea7a931072c9138ecff29b200e11858, cn=Mangilal Narender Surana
Date: 2026.08.31 18:11:34 +05'30'

NARENDER SURANA
DIRECTOR
DIN-00075086
Encl: A/a

ములుగు జీజీహెచ్‌ను బలోపేతం చేయాలి

డ్రైనేజీ, అదనపు ఓపీ గదులకు రూ.2.50 కోట్లు అవసరం

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరకు సీతక్క విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 29 (తెలుగు ప్రభ): ములుగు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని అన్ని విధాలుగా బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క కోరారు. ఈ మేరకు శనివారం సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వినతిపత్రం సమర్పించారు. ఆసుపత్రిలో డ్రైనేజీ, పారిశుద్ధ్య పనులకు రూ.50 లక్షలు, రోగుల సంఖ్యకు అనుగుణంగా అదనపు ఓపీ గదుల నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేయాలని సీతక్క కోరారు. ఆసుపత్రి నిర్వహణ, సేవల మెరుగుదలకు 50 మంది ఐహెచ్ఎంఎస్ వర్కర్లను నియమించి రూ.1.20 కోట్ల వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రిలో 132 టెక్నికల్ పోస్టులకు గాను ప్రస్తుతం కేవలం 14 మంది మాత్రమే పనిచేస్తున్నారని సీతక్క తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్టులను అత్యవసరంగా భర్తీ చేసి సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని కోరారు. క్రిటికల్ కేర్ బ్లాక్‌లో ర్యాంప్ ఏర్పాటు చేయడంతో పాటు 5 నుంచి 10 పడకల డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కంటి శస్త్రచికిత్సల కోసం అధునాతన ఆపరేషన్ థియేటర్, ఎంఆర్ఐ యంత్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ములుగు వంటి ఆదివాసీ ప్రాంతాల్లో తలసేమియా, సికిల్ సెల్ అనీమియా, హీమోఫీలియా వంటి వ్యాధులపై ప్రత్యేక అధ్యయనం, నిర్ధారణ, చికిత్స కోసం ప్రత్యేక పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీతక్క కోరారు. తద్వారా గిరిజనుల ఆరోగ్య సమస్యలపై సమగ్ర అధ్యయనం చేయడంతో పాటు ముందస్తు నిర్ధారణ, మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ములుగు జిల్లా ప్రజలు వైద్యం కోసం ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సీతక్క కోరారు. ఆమె విజ్ఞప్తిపై మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించి, సంబంధిత అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులకు సూచిస్తామని హామీ ఇచ్చినట్లు సీతక్క తెలిపారు.

ఇందిరమ్మ టవర్స్‌లో 1,920 ఇళ్ల కేటాయింపు

నాలుగు నియోజకవర్గాల్లో పారదర్శకంగా లాటరీ

ఆన్‌లైన్‌లో ఎంపికైన వారి వివరాలు

హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వీపీ గౌతమ్



హైదరాబాద్, ఆగస్టు 29 (తెలుగు ప్రభ): ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా శనివారం నిర్వహించిన లాటరీలో 1,920 ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించారు. ఖైరతాబాద్, కూకట్‌పల్లి, బహదూర్‌పుర, అంబర్‌పేట నియోజకవర్గాల్లో నిర్మించిన ఇళ్లకు సంబంధించి ఆయా ప్రాంతాల్లోని వివిధ ఫంక్షన్ హాల్స్‌లో లాటరీ నిర్వహించారు. అధికారులు, దరఖాస్తుదారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా లాటరీ ప్రక్రియ కొనసాగింది. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 16 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టు కింద నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్ ఇళ్ల కోసం డిమాండ్ సర్వే ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. ప్రాథమిక అర్హతలను నిర్ధారించిన అనంతరం అర్హులైన దరఖాస్తుదారులకు లాటరీ ద్వారా ఇళ్లను కేటాయిస్తున్నారు. ఆగస్టు 28 నుంచి 31 వరకు నిర్వహించనున్న ఈ లాటరీ ప్రక్రియను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అందులో భాగంగా శనివారం రెండో రోజు లాటరీ ప్రక్రియ పూర్తయింది. నేడు మరో నాలుగు నియోజకవర్గాల్లో లాటరీ ప్రక్రియలో భాగంగా ఆదివారం శేరిలింగంపల్లి, మలక్‌పేట, మేడ్చల్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు సంబంధించిన ఇళ్ల కేటాయింపునకు లాటరీ నిర్వహించనున్నారు. లాటరీలో ఎంపికైన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ విపి గౌతమ్ తెలిపారు. లాటరీలో ఎంపికైన వారి వివరాలను అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని చెప్పారు. దరఖాస్తుల స్వీకరణ సమయంలో ఎలాంటి ధ్రువపత్రాలను తీసుకోనందున, దరఖాస్తుదారులు సమర్పించిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో నిర్ధారించేందుకు ఈ పరిశీలన చేపడుతున్నట్లు వివరించారు. లాటరీలో ఎంపికైన వారిపై ఏవైనా అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉంటే తెలియజేసే అవకాశం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. అర్హులైన వారికే ఇళ్ల కేటాయింపు జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, లాటరీ ప్రక్రియపై ఎలాంటి అపోహలు, అనుమానాలకు తావు లేదని విపి గౌతమ్ స్పష్టం చేశారు.

బీసీ, ఈబీసీ స్కాలర్‌షిప్‌ల కేటాయింపుపై బీసీ కమిషన్ ఆరా

250, 100 మంది చొప్పున కేటాయింపునకు ప్రాతిపదిక ఏమిటి?

స్కాలర్‌షిప్‌ల సంఖ్య నిర్ణయించిన విధానం వెల్లడించాలి

గతేడాది కేటాయింపులు, ఎంపికైన విద్యార్థుల వివరాలివ్వండి

బీసీ సంక్షేమ కమిషనర్‌కు చైర్మన్ జి. నిరంజన్ లేఖ

హైదరాబాద్, ఆగస్టు 29 (తెలుగుప్రభ): మహాత్మ జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించే బీసీ, ఈబీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల కేటాయింపుపై తెలంగాణ బీసీ కమిషన్ ఆరా తీసింది. ఈ నెల 27న బీసీ సంక్షేమ కమిషనర్ బి. బాల మాయాదేవి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్న వివరాలపై పూర్తిసమాచారం అందించాలని బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ కోరారు. బీసీ సంక్షేమ శాఖ ప్రకటన ప్రకారం మొత్తం 350 మంది విద్యార్థులకు ఓవర్సీస్ విద్యానిధి స్కాలర్‌షిప్‌లు అందించనున్నారు. ఇందులో 250 మంది బీసీ విద్యార్థులు, 100 మంది ఈబీసీ విద్యార్థులు ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే ఈ రెండు వర్గాలకు వరుసగా 250, 100 మంది చొప్పున స్కాలర్‌షిప్‌లను కేటాయించేందుకు అనుసరించిన ప్రాతిపదిక ఏమిటో వివరించాలని చైర్మన్ కోరారు. ఈ మేరకు బీసీ సంక్షేమ కమిషనర్‌కు జి. నిరంజన్ లేఖ రాశారు. బీసీ, ఈబీసీ వర్గాలకు కేటాయింపుల సంఖ్యను నిర్ణయించడంలో ఏయే అంశాలను పరిగణనలోకి తీసుకున్నారో స్పష్టమైన వివరాలు ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే గతేడాది ఈ రెండు వర్గాలకు చేసిన స్కాలర్‌షిప్‌ల కేటాయింపులు, ఎంపికైన విద్యార్థుల సంఖ్య తదితర వివరాలను కూడా అందించాలని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది 350 స్కాలర్‌షిప్‌లలో బీసీ, ఈబీసీలకు కేటాయించిన కోటాను ఏ విధంగా నిర్ణయించారనే అంశంపై స్పష్టత కోసం కమిషన్ ఈ వివరాలను కోరినట్లు తెలుస్తోంది.

క్రీడలకు అధిక ప్రాధాన్యం

మూడేళ్లలో రూ.606 కోట్లకు చేరిన బడ్జెట్

అకాడమీలు 6 నుంచి 20కి పెంపు

సీఎం కప్‌తో గ్రామీణ క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం

క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్, ఆగస్టు 29 (తెలుగు ప్రభ): ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. క్రీడలకు కేటాయించే బడ్జెట్‌ను గణనీయంగా పెంచినట్లు చెప్పారు. 2024 – 25లో రూ.325 కోట్లు, 2025 – 26లో రూ.414 కోట్లు, 2026 – 27లో రూ.606 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని శనివారం రాష్ట్రవ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గచ్చిబౌలి హాకీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి శ్రీహరి మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ క్రీడా స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ అని కొనియాడారు. అద్భుతమైన ఆటతీరు, క్రమశిక్షణ, ఏకాగ్రతతో భారత హాకీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. ఆయన జీవితం ప్రతి క్రీడాకారుడికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆటలపై మక్కువ, ఏకాగ్రత, క్రమశిక్షణ ఉంటే విజయాన్ని సాధించవచ్చని మంత్రి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలను గ్రామపంచాయతీ, మండల స్థాయి నుంచి అసెంబ్లీ నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 5.41 లక్షల మంది యువ క్రీడాకారుల వివరాలను నమోదు చేసినట్లు వెల్లడించారు. గతంలో రాష్ట్రంలో ఆరు క్రీడా అకాడమీలు మాత్రమే ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్యను 20కి పెంచామని చెప్పారు. వీటిలో రెండు అకాడమీలు ఫిఫా టాలెంట్ డెవలప్‌మెంట్ సెంటర్లు, నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా గుర్తింపు పొందాయని తెలిపారు. మహిళల ఫుట్‌బాల్ కోసం ఏర్పాటు చేసిన ఫిఫా టాలెంట్ డెవలప్‌మెంట్ సెంటర్ దేశంలోనే తొలి మహిళా ఫుట్‌బాల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా గుర్తింపు పొందిందన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ సిద్ధం

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ – 2026 నిర్వహణకు తెలంగాణను ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిష్ఠాత్మక క్రీడా ఈవెంట్‌ను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించేందుకు అవసరమైన నిధులను కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. క్రీడాకారులు, కోచ్‌ల సంక్షేమంతో పాటు రాష్ట్రంలో క్రీడల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి, చైర్మన్ శివసేనారెడ్డి, వైస్ చైర్మన్ – ఎండీ డాక్టర్ ఏ. సోనిబాలాదేవితో కలిసి మేజర్ ధ్యాన్‌చంద్ మెమోరియల్ 'ఖేలో తెలంగాణ హాకీ లీగ్' ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో అర్జున అవార్డు గ్రహీత గాయత్రి గోపీచంద్, బ్యాడ్మింటన్ ఛాంపియన్ ట్రీసా జాలీ, ఆసియా క్రీడాకారిణి నందిని అగసరా, అధికారులు, క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

నేడు 'సండేస్ ఆన్ సైకిల్'

జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం 'సండేస్ ఆన్ సైకిల్ – స్పెషల్ ఎడిషన్' నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల కేంద్రాలతో పాటు హైదరాబాద్‌లోని వివిధ స్టేడియాల్లో కార్యక్రమాలు జరగనున్నాయి. క్రీడాకారులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజల్లో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, శారీరక దారుఢ్యంపై అవగాహన కల్పించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

22ఏ భూముల సమస్య పరిష్కరించాలి

లేదంటే సంగారెడ్డి కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం

వారం రోజులే గడువు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు

పటాన్‌చెరులో 50,565 ఎకరాలు, లక్ష ఇళ్లు 22ఏలో ఉన్నాయని వెల్లడి

హైదరాబాద్/పటాన్‌చెరు, ఆగస్టు 29 (తెలుగు ప్రభ): పటాన్‌చెరు నియోజకవర్గంలో 22ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూములు, ఇళ్ల సమస్యను వారం రోజుల్లో పరిష్కరించాలని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే రైతులు, ఇళ్ల యజమానులతో కలిసి సంగారెడ్డి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని, అక్కడే వంటావార్పు చేపట్టి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. శనివారం పటాన్‌చెరువులోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 22ఏ బాధితుల సమావేశానికి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధితులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న ఇళ్లను కూల్చివేస్తున్నారని, రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో, బ్యాంకు రుణాలు కూడా అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోనే దాదాపు లక్ష ఇళ్లు, 50 వేల ఎకరాలకు పైగా భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం దారుణమని హరీశ్‌రావు అన్నారు. గుమ్మడిదలలో 12,432 ఎకరాలు, అమీన్‌పూర్‌లో 3,200, రామచంద్రాపురంలో 8,300, పటాన్‌చెరులో 12,300, జిన్నారంలో 13,900 ఎకరాలు కలిపి మొత్తం 50,565 ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చారని పేర్కొన్నారు. దశాబ్దాలుగా ప్రజలు ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నారని, ప్రభుత్వం లేఅవుట్లు, మున్సిపల్ అనుమతులు ఇచ్చి, విద్యుత్, నల్లా కనెక్షన్లు అందించడంతో పాటు ఆస్తిపన్ను కూడా వసూలు చేసిందని అన్నారు. ఇప్పుడు అదే ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని మండిపడ్డారు. 22ఏ కారణంగా రిజిస్ట్రేషన్లు, బ్యాంకు రుణాలు నిలిచిపోవడంతో పిల్లల చదువులు, పెళ్లిళ్లకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.

సీఎం, మంత్రి ఆస్తులపై ప్రశ్నలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆస్తులు కూడా 22ఏ జాబితాలో ఉన్నాయని తాను వెల్లడించిన తర్వాత.. ఎలాంటి దరఖాస్తు లేకుండానే వాటిని జాబితా నుంచి ఎలా తొలగించారని హరీశ్‌రావు ప్రశ్నించారు. సామాన్యుల ఆస్తులకు కూడా అదే విధంగా ఎందుకు తొలగించడం లేదని నిలదీశారు. 22ఏ సమస్యను 98 శాతం పరిష్కరించామని మంత్రి పొంగులేటి చెబుతున్నారని, అదే నిజమైతే పటాన్‌చెరులో ఇంకా 50 వేల ఎకరాల భూములు, లక్షల ఇళ్లు ఎందుకు నిషేధిత జాబితాలో ఉన్నాయని ప్రశ్నించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించిన అధికారులు తప్పు చేసి ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పటాన్‌చెరు ప్రజల తరఫున సంగారెడ్డి కలెక్టర్‌కు హరీశ్‌రావు హెచ్చరిక జారీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి వారం రోజుల్లో 22ఏ జాబితాలో ఉన్న భూములు, ఇళ్ల వివరాలను కలెక్టర్‌కు అందిస్తారని తెలిపారు. వాటిని వెంటనే నిషేధిత జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే 50 వేల ఎకరాల భూముల రైతులు, లక్షలాది ఇళ్ల యజమానులను సమీకరించి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. సమస్య పరిష్కారమయ్యే వరకు అక్కడే బైఠాయించి వంటావార్పు చేపడతామని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

పేదలకు పట్టాలు ఇచ్చాం

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పటాన్‌చెరు ప్రాంత అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టామని హరీశ్‌రావు పేర్కొన్నారు. జీవో 58, 59 కింద పటాన్‌చెరులో 9 వేల మందికి పైగా పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామని తెలిపారు. ప్రజల ఇళ్లు, భూముల సమస్యలను పరిష్కరించి వారికి భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ఆరోగ్య రంగంలో భారత్ అద్భుత ప్రగతి

పదేళ్లలో మెడికల్ కాలేజీలు 387 నుంచి 846కు

1.4 లక్షలకు పెరిగిన ఎంబీబీఎస్ సీట్లు

కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి

కిడ్నీ వ్యాధుల నివారణ, ముందస్తు గుర్తింపుపై దృష్టి పెట్టాలని సూచన



హైదరాబాద్, ఆగస్టు 29 (తెలుగుప్రభ) : గత దశాబ్ద కాలంలో దేశ ఆరోగ్య రంగం అనూహ్యమైన ప్రగతి సాధించిందని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. వైద్య విద్య, ప్రాథమిక ఆరోగ్య సేవలు, డిజిటల్ హెల్త్, ఆధునిక వైద్య సేవల విస్తరణలో కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. శనివారం హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కిడ్నీ సింపోజియం – 2026లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కిడ్నీ సంరక్షణ, అవయవ మార్పిడి, ఆధునిక వైద్య చికిత్స రంగాల్లో యశోద హాస్పిటల్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ రెనల్ సైన్సెస్ అందిస్తున్న సేవలను కిషన్‌రెడ్డి అభినందించారు. 2014లో దేశంలో 387గా ఉన్న మెడికల్ కాలేజీల సంఖ్య ప్రస్తుతం 846కు చేరిందని చెప్పారు. ఎంబీబీఎస్ సీట్లు 51,348 నుంచి దాదాపు 1.4 లక్షలకు పెరిగాయని, ఎయిమ్స్ సంఖ్య 7 నుంచి 23కు చేరిందని వెల్లడించారు. ప్రాథమిక ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు దేశవ్యాప్తంగా 1.86 లక్షలకు పైగా ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా సుమారు రూ.2 లక్షల కోట్ల మేర ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గిందని పేర్కొన్నారు. 20 వేలకు పైగా జన్ ఔషధి కేంద్రాల ద్వారా తక్కువ ధరలకు జనరిక్ మందులు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వివరించారు. మారుతున్న జీవనశైలి కారణంగా మధుమేహం, అధిక రక్తపోటు వంటి నాన్ కమ్యూనికేబుల్ వ్యాధులు పెరుగుతున్నాయని, వాటి ప్రభావం కిడ్నీలు, గుండె, కాలేయంపై పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కిడ్నీ వ్యాధులను కేవలం చికిత్సతోనే కాకుండా నివారణ, ముందస్తు గుర్తింపు ద్వారా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు.

32 లక్షల మందికి ఉచిత డయాలసిస్

ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రామ్ ద్వారా ఇప్పటివరకు 32 లక్షలకు పైగా రోగులకు 4 కోట్లకు పైగా ఉచిత హీమోడయాలసిస్ సెషన్లు అందించినట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. దీంతో అనేక కుటుంబాలు రూ.10 వేల కోట్లకు పైగా వైద్య ఖర్చులను ఆదా చేసుకున్నాయని చెప్పారు. జాతీయ ఎన్‌సీడీ కార్యక్రమంలో భాగంగా కోట్లాది మందికి హైపర్‌టెన్షన్, డయాబెటిస్ స్క్రీనింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. డిజిటల్ హెల్త్ రంగంలో 96 కోట్లకు పైగా ఏబీహెచ్‌ఏ ఖాతాలు అనుసంధానిత ఆరోగ్య సేవలకు పునాది వేశాయని తెలిపారు. కిడ్నీ ఆరోగ్య పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని కిషన్‌రెడ్డి అన్నారు. బీపీ, షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవడంతో పాటు అవసరం లేకుండా పెయిన్‌కిల్లర్స్ వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉంటేనే కిడ్నీ వ్యాధులపై సమర్థవంతంగా పోరాడగలమని, ఈ ప్రయత్నం ప్రజా ఉద్యమంగా మారాలని ఆకాంక్షించారు. అవయవదానాన్ని మరింత ప్రోత్సహించాలని, అవయవ మార్పిడి వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవ మార్పిడి ఒక వ్యక్తికి కొత్త జీవితాన్ని అందిస్తుందని పేర్కొంటూ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన 'అవయవదానం మహాదానం' సందేశాన్ని గుర్తుచేశారు.

వైద్య పరిశోధనకు హైదరాబాద్ కేంద్రం

ఫార్మసీ రంగంతో పాటు అడ్వాన్స్‌డ్ హెల్త్‌కేర్, వైద్య పరిశోధన, మెడికల్ వాల్యూ టూరిజంలో హైదరాబాద్ అంతర్జాతీయ కేంద్రంగా ఎదుగుతోందని కిషన్‌రెడ్డి అన్నారు. సింపోజియంలో పాల్గొన్న వైద్యులు, పరిశోధకులు, ఆస్పత్రి సిబ్బందిని అభినందించారు.

నేడు చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో కిషన్ రెడ్డి పర్యటన

వికారాబాద్, తాండూర్ రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనుల పరిశీలన

హైదరాబాద్, ఆగస్టు 29(తెలుగుప్రభ): చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల, వికారాబాద్, తాండూర్ ప్రాంతాల్లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదివారం పర్యటించనున్నట్లు ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కిషన్‌రెడ్డి పర్యటన వివరాలను వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నియోజకవర్గంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను కిషన్‌రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వికారాబాద్, తాండూర్ రైల్వే స్టేషన్లలో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద చేపడుతున్న ఆధునికీకరణ పనులను పరిశీలిస్తారని చెప్పారు. పనుల పురోగతి, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలను కేంద్ర మంత్రి పరిశీలించనున్నట్లు వెల్లడించారు. చేవెళ్ల – వికారాబాద్– బీజాపూర్ జాతీయ రహదారి పనులు ప్రస్తుతం వేగంగా కొనసాగుతున్నాయని విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. మరో ఆరు నెలల్లో రహదారి నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గంలో మౌలిక వసతులు, రోడ్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు కీలకంగా ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎంపీ విమర్శించారు. పాలిటెక్నిక్ విద్యార్థులు, నిరుద్యోగులు, రైతుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ సమన్వయంతో దశలవారీగా ప్రజా పోరాటాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వాటి పరిష్కారం కోసం పార్టీ తరఫున ఉద్యమాలను విస్తృతం చేస్తామని విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.

జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో నియామకాలు

అర్హత కలిగిన ఏజెన్సీల నుంచి ప్రతిపాదనలకు ఆహ్వానం

హైదరాబాద్, ఆగస్టు 29 (తెలుగు ప్రభ): భారత ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో రాష్ట్రంలో అమలవుతున్న జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం పర్యవేక్షణకు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో సిబ్బందిని నియమించేందుకు వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. పథకం అమలును సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు అవసరమైన సిబ్బంది నియామకానికి అర్హత కలిగిన ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల నుంచి దరఖాస్తులు, ప్రతిపాదనలు కోరుతున్నట్లు వ్యవసాయ శాఖ డైరెక్టర్ ప్రకటించారు. పథకం పర్యవేక్షణ కోసం ప్రాజెక్ట్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులకు సిబ్బందిని సమకూర్చుకునేందుకు ఏజెన్సీల నుంచి ప్రతిపాదనలు స్వీకరించనున్నట్లు తెలిపారు. నియామకాలకు సంబంధించిన విద్యార్హతలు, జీతభత్యాలు, ఇతర నియమ నిబంధనలు, అర్హత ప్రమాణాల వివరాలను తెలుసుకోవడానికి వ్యవసాయ శాఖ డైరెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. పథకం అమలు పర్యవేక్షణను మరింత పటిష్టం చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ఈ నియామకాలు చేపడుతున్నట్లు వ్యవసాయ శాఖ వెల్లడించింది.

Canara Bank — KOMPALLY BRANCH

Sy No.160, Plot No.9, Central Park, NH-7, Medchal Road, Kompally, Hyderabad-500100

E-AUCTION SALE NOTICE

Date & Time of E-Auction : 30.09.2026 11:30 A.M. to 12:30 P.M
(With unlimited extension of 5 minutes duration each till the conclusion of the sale)
The Earnest Money Deposit (EMD) shall be deposited on or before 29.09.2026 at 5:00 PM

Sub: Notice under Section 13(4) of the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 read with Rule 8(6) of the Security Interest (Enforcement) Rules, 2002

Notice is hereby given to the public in general and in particular to the Borrower(s) and Guarantor(s) and other parties that the below described immovable property mortgaged/charged to the Secured Creditor, the Constructive/Physical possession of which has been taken by the Authorised Officer of the **Canara Bank, Kompally Branch** will be sold on **"As is where is", "As is what is", and "Whatever there is"** for recovery of dues to the Canara Bank plus unapplied interest and bank charges thereon are mentioned below.

Name and Address of the Borrower: M/s Mithra Solar Systems, # 6-01/1/1/8, I Floor, Above Hero Show room, Venkateswara Enclave, NH-7, Suchitra X Roads, Jeedimetla (V), Hyderabad-500055. **Sri Pentaparthi Bhaskar Reddy,** Prop. of **M/s Mithra Solar Sytems,** H No. 1-5-1120/49 and 50, 404, Silver Oak Apartment, Century Avenue, Pakalakunta, AlwaL, Hyderabad-500055.

Total Liabilities: Rs.88,89,038.87 (Rupees. Eighty eight lakhs eighty nine thousand thirty eight and eighty seven paise only) plus unapplied interest w.e.f 18.08.2026 and Bank charges.

DETAILS AND FULL DESCRIPTION OF THE PROPERTY

All that the Residential Flat No.404 on the fourth floor of plinth area 1465 Square feet(including common areas and one car parking in stilt) along with undivided share of land admeasuring 59 sq yds or 49.32 Sq mts (out of 1333.33 Square yards) in the building name known as "Silver Oak Apartments" on plot bearing Nos. 49 & 50 in survey No.561(P), Covered under Ward No.1 and Block No.5, situated at Pakalakunta, Alwal, Alwal Village, under Greater Hyderabad Municipal Corporation, Alwal Circle, Malkajgiri Mandal, Ranga Reddy District standing in the name of Sri. P Bhaskar Reddy S/o P Ranga Reddy. **Boundaries of the Flat:** North: Open to Sky, South: Open to Sky, East: Corriodor, West: Open to Sky. **Boundaries of the Plot:** North: 40'-0" Wide Road, South: Plot No.51, East: 40'-0" Wide Road, West: 30'-0" Wide Road. **CERSAI ID: 400010742024**

Reserve Price: Rs.80,55,000/- EMD: Rs.8,05,500/- Bid Increment: Rs.50,000/-

The property can be inspected, with Prior Appointment with Authorized Officer, on 28.09.2026 between 11.00AM and 3.00PM.

* No Known Encumbrances to the Knowledge of the Bank.* **Property is under Symbolic Possession**

EMD amount of 10% of the Reserve Price is to be deposited in E-Wallet of M/s PSB Alliance Private Limited (BAANKNET) portal directly or by generating the challan therein to deposit the EMD through NEFT/RTGS in the account details as mentioned in the said challan.
Auction Will be held through Online Portal **https://baanknet.com**
For Bidding Process Manual, Bidder Registration and Payment of EMD Kindly Visit the Online Portal https://baanknet.com. Contact: 8291220220 E-mail: **support.baanknet@psballiance.com**
For detailed terms and conditions of the sale please refer the link "E-Auction" provided in Canara Bank's website **(www.canarabank.com)** or may contact Authorized Officer/Branch Incharge **Kompally Branch, Canara Bank, Ph.No.7382932199/RO team-9440905203, e-mail id:cb2427@canarabank.com/ rohyd3rec@canarabank.com** may be contacted on during office hours on any working day.

Date: 27.08.2026, Place: Hyderabad **Authorised Officer, Canara Bank**

CAPITALINDIA — DEMAND NOTICE

Regd. Office: 701, 7th Floor, Aggarwal Corporate Tower, Plot No. 23, District Centre, Rajendra Place, New Delhi, India - 110008 Tel: +91 11 49546000
Email : wecare@capitalindia.com CIN : L74899DL1994PLC128577

Under The Provisions of The Securitisation And Reconstruction of Financial Assets And Enforcement of Security Interest Act, 2002 ("the Act") And The Security Interest (enforcement) Rules, 2002 ("the Rules")

The undersigned being the authorized officer of **Capital Indian Finance Ltd.** under the Act and in exercise of powers conferred under Section 13 (12) of the Act read with the Rule 3, issued Demand Notice(s) under Section 13(2) of the Act, calling upon the following borrower(s) to repay the amount mentioned in the respective notice(s) within 60 days from the date of receipt of the said notice. The undersigned reasonably believes that borrower(s) is/are avoiding the service of the demand notice(s), therefore the service of notice is being effected by affixation and publication as per Rules. The contents of demand notice(s) are extracted herein below:

Name of the Borrower(s)	Demand Notice Date / Amount	Description of (Immovable property) properties mortgaged
1.JAI BHAVANI WOOD WORKS AND INTERIOR DECORATES (Through its Properitorship) Mr. ALLAGARI SRIHARI S/O Mr. VITTAL ALLAGARI 2. Mr. ALLAGARI SRIHARI S/O Mr. VITTAL ALLAGARI 3. Mrs. ALLAGARI PUSHPALATHA D/O Mr. RAMAKISTAIAH KAMMARI 4. Mr. ALLAGARI NAVEEN S/O Mr. ALLAGARI SRIHARI NLNLAPHDB0035459	20-08-2026 Rs. 81,13,434/- (Rupees Eighty One Lakh Thirteen Thousand Four Hundred Thirty Four Only) As On : 20.08.2026	All That The Part And Parcel Of Plot No. 187/part (north Side Portion)admeasuring 100.0 Sq.yards & Plot No. 187/part (south Sideportion), Admeasuring 100.0 Sq.yards, Thus The Total Land Admeasuring 200.0 Sq.yards Or 167.2 Sq.meters, In Survey Nos. 313/aa & 314/aa,covered Under Block No.7, Situated At Subash Nagar Of Jeedimetlavillage, Quthbullapur Mandal, Under Ghmc Circle, Medchal-malkajgiridistrict, Telangana State And Bounded As Follows: North - Plot No: 188, South: Plot No:184, East- Plot No: 186, West: 25'-0" Wide Road.

The borrower(s) are hereby advised to comply with the demand notice(s) and to pay the demand amount mentioned therein and hereinabove within 60 days from the date of this publication together with applicable interest, additional interest, bounce charges, cost and expenses till the date of realization of payment. The borrower(s) may note that CIFL is a secured creditor and the loan facility availed by the Borrower(s) is a secured debt against the movable/immovable property/properties being the secured asset(s) mortgaged by the borrower(s).
In the event borrower(s) are failed to discharge their liabilities in full within the stipulated time, CIFL shall be entitled to exercise all the rights under Section 13(4) of the Act to take possession of the secured asset(s) including but not limited to transfer the same by way of sale or by invoking any other remedy available under the Act and the Rules thereunder and realize payment. CIFL is also empowered to ATTACH AND/OR SEAL the secured asset(s) before enforcing the right to sale or transfer. Subsequent to the Sale of the secured asset(s), CIFL also has a right to initiate separate legal proceedings to recover the balance dues, in case the value of the mortgaged properties is insufficient to cover the dues payable to the CIFL. This remedy is in addition and independent of all the other remedies available to CIFL under any other law.
The attention of the borrower(s) is invited to Section 13(8) of the Act, in respect of time available, to redeem the secured assets and further to Section 13(13) of the Act, whereby the borrower(s) are restrained/prohibited from disposing of or dealing with the secured asset(s) or transferring by way of sale, lease or otherwise (other than in the ordinary course of business) any of the secured asset(s), without prior written consent of CIFL and non-compliance with the above is an offence punishable under Section 29 of the said Act. The copy of the demand notice is available with the undersigned and the borrower(s) may, if they so desire, can collect the same from the undersigned on any working day during normal office hours.

Place: Medchal-Malkajgiri (Telangana) Date: 30/08/2026 **Sd/- Authorised Officer Capital India Finance Ltd**

SMFG INDIA CREDIT COMPANY LIMITED

Corporate office at 11th Floor, C Wing, Embassy 247, Lal Bahadur Shastri Marg, Gandhi Nagar, Vikhroli (West), Mumbai, Maharashtra – 400083

SALE NOTICE FOR SALE OF IMMOVABLE PROPERTIES

E-Auction Sale Notice of 15 days for Sale of Immovable Asset(s) under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 read with proviso to rule 8 and 9 of the Security Interest (Enforcement) Rules, 2002
Notice is hereby given to the public in general and in particular to the Borrower(s) and Guarantor(s) that the below described immovable properties mortgaged/charged to the Secured Creditor, the possession of which has been taken by the Authorised Officer of SMFG India Credit Co. Ltd./Secured Creditor, will be sold on **"As is where is", "As is what is", and "Whatever there is"** on the date and time mentioned herein below, for recovery of the dues mentioned herein below and further interest and other expenses thereon till the date of realization, due to SMFG India Credit Co. Ltd./Secured Creditor from the Borrowers and Guarantor(s) mentioned herein below. The reserve price, Earnest Money Deposit (EMD) and last date of EMD deposit is also mentioned herein below:

Borrower(s) /Guarantor(s)/ Loan Account	Demand Notice Date and Amount	Description of the Immovable property	Reserve Price, EMD & Last Date of Submission of EMD	Date and time of E-Auction
1.SRI LAKSHMI GANAPATHI ENTERPRISES 2.MALLURU ALEKHYA 3.MALLURU NAGA VENKATA SATYA ANJANEYA SURESH Loan Account No: 212120911710744, 212120911404299	10/10/2024 **Rs.40,85,466/- [RUPEES FORTY LAKHS EIGHTY-FIVE THOUSAND FOUR HUNDRED AND SIXTY-SIX ONLY]** as on **08-10-2024**	All That Piece And Parcel Of Property Krishna District Old (present Eluru District) – Nuzvidu Sro – Nuzvidu Revenue Mandal – Annavaram Village R.s.no.160/3 (in This An Extent Of Ac.0.15 1/2 Cents) – R.s.no.160/3a (in This An Extent Of Ac.0.06 1/2 Cents) – Within This Total An Extent Of 1064.8 Sq. Yards Of Property With All Easement Right Being Bounded By:east: Site Of Malluru Lakshmanarao, Rajaputra Sobharani, Lakshmiphani Sri Durga Devi Site.west: 19 Links Width Joint Pathway North: Site Of Church And Others South: Malluru Naga Vekata Satya Anjaneya Suresh, Malluri Lakshmanarao Joint Rice Mill, Site.	Reserve Price: **Rs. 5168000/- (Rupees Fifty-One Lakh Sixty-Eight Thousand only)** EMD:**Rs. 516800/- (Rupees Five Lakh Sixteen Thousand Eight Hundred only)** Last date of EMD Deposit: 16-09-2026	Date: 17-09-2026 Time: 11:00 am to 02:00 pm (with unlimited extensions of 5 minute each)

For detailed terms and conditions of the sale, please Contact **1) Mr.S.Kiran: +91-9247330922 2)Mr. K Praveen: +91-9884776478 4) Mr. A.Jegadash: +91- 9597959562 or refer to the link provided in SMFG India Credit Company Limited/Secured Creditor's website i.e.** www.smfgindiacredit.com.

